క్లుప్తంగా

కైకలూరులో జనసేన రౌడీ మూకల దాడి దారుణం



దేవరాపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న మండల అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు

దేవరాపల్లి : కైకలూరులో ఎస్సీ యువకులపై జనసేన రౌడీ మూకలు మారణాయుధాలతో దాడి చేయడాన్ని మండల అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు దేవరాపల్లిలో ఆ సంఘం సభ్యులు నిరసన తెలిపారు. అంబేడ్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ దాడిలో గాయపడిన కైకలూరు నియోజకవర్గంలోని దాన గూడెం ఎస్సీ యువకులకు న్యాయం చేయాలని, దాడి చేసిన వారిపై వెంటీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఇలాకాలో దళితులను గ్రామ బహిష్కరణం చేయడం దారుణమన్నారు. నిరసనలో సంఘం సమన్వయకర్త సబ్బవరపు మాలిబాబు, కోశాధికారి అప్పారావు, కంకడాల సన్నిబాబు పాల్గొన్నారు.

దేవరాపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా సత్యారావు ప్రమాణ స్వీకారం



దేవరాపల్లి పీఏసీఎస్ చైర్మన్ సత్యారావు, డైరెక్టర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు

దేవరాపల్లి: దేవరాపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా పూడి సత్యారావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని సొసైటీ అధ్యక్షుడు పూడి సత్యారావు, డైరెక్టర్ గొంతిన నర్సింహమూర్తిలను సత్కరించారు. కాగా మరో డైరెక్టర్ రైవాడకు చెందిన చల్లా నానాజీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. తనకు పీఏసీఎస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తామని మాట ఇచ్చి, ఆతర్వాత డైరెక్టర్‌గా నియమించడం పట్ల అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం.

కమ్యూనిటీ హాలు ప్రారంభం...

స్థానిక ఎరుకలపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం ప్రారంభించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ దీనికి రూ.25 లక్షలు నిధులు మంజూరు చేశారు. నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఎమ్మెల్యే ప్రారంభించారు.

మరో వైద్యుడిని నియమించండి



సీపీఎం ఆధ్వర్యంలో కొత్తకోట పీహెచ్‌సీ వద్ద నిరసన

రావికమతం: కొత్తకోట పీహెచ్‌సీకి మరో డాక్టర్‌ను నియమించాలని సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనులు మంగళవారం నిరసన తెలిపారు. కొత్తకోట పీహెచ్‌సీ పరిధిలో 29 గిరిజన గ్రామాలు ఉన్నాయని, ఇక్కడ తరుచూ ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న దృష్ట్యా, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం పీహెచ్‌సీకి ఒక్క డాక్టర్ మాత్రమే ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మరో వైద్యుడిని నియమిస్తే మెడికల్ క్యాంప్‌లకు వైద్యసేవలు అందించడానికి వీలవుతుందని సీపీఎం నాయకుడు కె.గోవిందరావు అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కె.కోటపాడు : మండలంలో కె.కోటపాడు, వారాడ 33 కేవీ సబ్ స్టేషన్‌లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు బుధవారం మార్పు చేయడం జరుగుతుందని నర్సీపట్నం ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ ఈఈ ఎ.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఈ కారణంగా కె.కోటపాడు, గొండుపాలెం, కింతాడ, దాలివలస, మర్రివలస, గొట్లాం, కె.సంతపాలెం, మేడిచర్ల, రొంగలినాయుడుపాలెం, పైడంపేట, వారాడ, పిండ్రంగి, ఆనందపురం, ఆర్.వై.అగ్రహారం, ఎ.కోడూరు గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ ఉండదని తెలిపారు.

ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి

మాకవరపాలెం : ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆన్‌రాక్ భూ నిర్వాసితులు కోరుతున్నారు. ఈ మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని రాచపల్లి రెవెన్యూ పరిధిలో 2007లో ఆన్‌రాక్ రిఫైనరీ నిర్మాణం కోసం జరిగిన భూ సేకరణలో ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇళ్లస్థలాలు పంపిణీ చేశారు. వెంకయ్యపాలెం, చిన రాచపల్లి, రామన్నపాలెం గ్రామాల్లో సుమారు 30 మందికిపైగా నిర్వాసితుల జిరాయితీ భూముల్లో ఏర్పాటు చేసుకున్న నివాసాలు కోల్పోయినా ఇప్పటికీ స్థలాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో సోమవారం కలెక్టర్‌కు విన్నవించామని భూనిర్వాసితులు చింతల వరహాలమ్మ, అప్పనాయుడు, కన్నాలమ్మ తెలిపారు.



ఎంపీపీ రాజేశ్వరిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



మాజీ ఎంపీపీ సత్యనారాయణ

రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి, ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం చేపట్టిన అన్నదాత పోరును భగ్నం చేసేందుకు కూటమి ప్రభుత్వం పోలీసుల ద్వారా కుటిల ప్రయత్నాలు చేసింది. మంగళవారం తెల్లవారు నుంచే పోలీసులు యూనిఫామ్ లేకుండా మఫ్టీలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఇళ్లకు చేరుకుని వారిని హౌస్ అరెస్టులు చేశారు.



సరుగుడులో ఎంపీపీ లక్ష్మణమూర్తి నియోజకవర్గ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు గంగరాజు నాయకులను అడ్డుకున్న పోలీసులు

అన్నదాత పోరుబాటకు అడ్డంకులు

వైఎస్సార్‌సీపీ నాయకుల హౌస్‌అరెస్టు



కె.కోటపాడులో ఎంపీపీ జగన్‌మోహన్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.



వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిటికెల రమణ



పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావును ఉదయాన్నే హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



మామిడిపల్లిలో జెడ్పీటీసీ కర్రి సత్యం హౌస్ అరెస్టు



చౌడువాడలో జేసీఎస్ కన్వీనర్, ఎంపీటీసీ రాజేష్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు



మాడుగుల ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ హౌస్ అరెస్టు



మాడుగుల వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, చిన్నారావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



మాడుగులలో వైఎస్సార్‌సీపీ మాడుగుల పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు హౌస్ అరెస్టు

మాడుగుల : రైతుల కష్టాలపై వినతి పత్రం అందజేయడానికి రైతుల పక్షాన శాంతియుత నిరసనకు సిద్ధమైన వైఎస్సార్‌సీపీ నాయకులను హౌస్‌అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. మంగళవారం ఆయనను అనకాపల్లిలో జరగనున్న రైతు పోరుబాట కార్యక్రమానికి వెళ్లకుండా తన స్వంత నివాసంలో ఉదయం ఆరు గంటలకే హౌస్‌అరెస్టు చేశారు. భారత రాజ్యాంగంలో ప్రశ్నించే స్వేచ్ఛ ప్రజలకు కల్పించిందని గుర్తు చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆర్‌బీకేల ద్వారా సకాలంలో సీజన్‌కు ముందుగానే ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కాగా వైస్ ఎంపీపీ పోలిమేర విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావును కూడా రైతులతో కలసి వెళ్లకుండా నిర్బంధించారు.



తోటకూరపాలెంలో హౌస్ అరెస్టయిన ఎంపీపీ పైలా రాజు



వారాడలో సర్పంచ్ వెంకటరావును అరెస్ట్ చేసిన పోలీసులు



కొత్తపెంటలో సర్పంచ్ వెంకటరావు హౌస్ అరెస్టు



వడ్డాదిలో టౌన్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నారాయణమూర్తి నిర్బంధం



శివరాంపురంలో మండల స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు అప్పలరాజు గృహ నిర్బంధం



పెదమదీనలో గృహ నిర్బంధంలో జిల్లా కార్యదర్శి కొండబాబు



పెదమదీనలో మండల పార్టీ అధ్యక్షుడు అచ్చింనాయుడు హౌస్‌అరెస్టు



రోలుగుంటలో జెడ్పీటీసీ గృహంలో హౌస్ అరెస్ట్ అయిన వైఎస్సార్‌సీపీ నాయకులు



వడ్డాదిలో గృహనిర్బంధంలో జెడ్పీటీసీ రాంబాబు



చోడవరం : గాంధీగ్రామంలో చోడవరం ఎంపీపీ గాడి కాసు హౌస్ అరెస్టు

నర్సీపట్నం : అన్నదాత పోరుకు తరలివెళ్లకుండా మున్సిపాలిటీలోని మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, నర్సీపట్నం మండలం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మండల మాజీ పార్టీ ప్రెసిడెంట్ సుర్ల సత్యనారాయణను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. అలాగే గ్రామ సర్పంచ్‌లు, ముఖ్య నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు.

మాకవరపాలెం : అన్నదాత పోరు విజయవంతం కాకుండా వైఎస్సార్‌సీపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల యర్రాపాత్రుడు, ఎంపీపీ సర్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు చిటికెల రమణ, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, రామన్నపాలెం సర్పంచ్ మాకిరెడ్డి అయ్యప్ప, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాశపు నాగేశ్వరరావులను తెల్లవారుజామున 3 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోలీసులు హౌస్ అరెస్ట్‌లో ఉంచారు. అయినప్పటికీ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు నర్సీపట్నం తరలివెళ్లి అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాతవరం : మండల కేంద్రంలో జెడ్పీటీసీ అప్పలనర్స ఇతర వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులను హౌస్ అరెస్టులు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావును పి.కె.గూడెంలో, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండి గంగరాజు, పార్టీశ్రేణులను సరుగుడులో, వైస్ ఎంపీపీ పైల సునీల్‌ను గన్నవరంలో, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మంకు సాంబమూర్తిని మర్రిపాలెంలో మఫ్టీలో పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. నాతవరం నర్సీపట్నం మండలాల సరిహద్దు మొండికండి జంక్షన్‌లో నర్సీపట్నం తుని మధ్య ఆర్అండ్‌బీ రోడ్డుపై నాతవరం ఎస్ఐ సిహెచ్.భీమరాజు ఆర్డీవో కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌కు మద్దతుగా వెళుతున్న నాయకులు, కార్యకర్తలను అడ్డుకున్నారు. నర్సీపట్నంలో ఆందోళన కార్యక్రమం ముగిసే వరకు ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బయటకు వెళ్లకుండా పోలీసులు ఆటంకాలు సృష్టించారు.

కె.కోటపాడు : అన్నదాత పోరుకు వెళ్లకుండా మంగళవారం తెల్లవారుజాము నుండే వైఎస్సార్‌సీపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్‌లు చేశారు. కె.కోటపాడులో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్‌ను, చౌడువాడలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, జేసీఎస్ కన్వీనర్, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, పార్టీ నియోజకవర్గ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఆకుల సాయి ప్రసాద్, వారాడ సర్పంచ్ గొర్రుపోటు వెంకటరావు ఇళ్లకు ఉదయాన్నే కె.కోటపాడు, ఎ.కోడూరు పోలీస్‌స్టేషన్‌ల సిబ్బంది వెళ్లి హౌస్ అరెస్టులు చేశారు. రైతులు యూరియా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి చేస్తున్న శాంతియుత పోరుకు గ్రామంలోనే ముందస్తుగా ప్రభుత్వం అడ్డుకోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మాడుగుల రూరల్ : అన్నదాత పోరు కార్యక్రమానికి అనకాపల్లి వెళ్లకుండా పార్టీ శ్రేణులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ఆయా నేతలను ఇంట్లోనే నిర్బంధించారు. మండల పరిషత్ అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్‌ను ఆయన స్వగ్రామం జె.డి.పేటలో ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మను జాలంపల్లి శివారు లోవకొత్తపల్లిలో, ఎం.కోడూరులో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావును నిర్బంధించారు. మాడుగుల మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టరు, వి.వి.అగ్రహారం మాజీ సర్పంచ్ సయ్యపురెడ్డి నారాయణరావు అనకాపల్లి కారులో వెళ్తుండగా, మార్గమధ్యంలో ముద్దుర్తి వద్ద చోడవరం సీఐ కారు ఆపి ఆయనను అరెస్టు చేశారు. పార్టీకి చెందిన వారిని అక్రమంగా హౌస్‌అరెస్టు చేయడంపై నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.

దేవరాపల్లి : ఎరువుల కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సిద్ధమైన వైఎస్సార్‌సీపీ నేతలను హౌస్ అరెస్టు చేయడం దారుణమని దేవరాపల్లి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, ఎ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణను ఎ.కొత్తపల్లిలో హౌస్ అరెస్టు చేశారు. జెడ్పీటీసీ కర్రి సత్యంను మామిడిపల్లిలో, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావును బోయిలకింతాడలో, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలితానాయుడును దేవరాపల్లిలో, వెంకటరాజుపురం సర్పంచ్ సంతోష్ కుమార్‌ను, కొత్తపెంట సర్పంచ్ వెంకటరావును ఆయా గ్రామాల్లో పోలీసులు గృహనిర్బంధం చేశారు.

బుచ్చెయ్యపేట : ప్రభుత్వం రైతులకు యూరియ అందకుండా కట్టడి చేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అన్నదాత పోరుకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు కలిగించారు. మంగళవారం ఉదయం ఐదు గంటలకే మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, జెడ్పీటీసీ దొండా రాంబాబు, వడ్డాది టౌన్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి, మండల స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు నమ్మి అప్పలరాజు, జిల్లా కార్యదర్శి జోగా కొండబాబు ఇళ్లకు పోలీసులు వెళ్లి హౌస్ అరెస్ట్ చేశారు. ఇల్లు కదిలితే అరెస్ట్ చేస్తామని నోటీసులు అందించారు. ఇళ్ల వద్దే మధ్యాహ్నం వరకు పోలీసులు కాపలా కాశారు. పలు గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులను అనకాపల్లిలో జరిగే ర్యాలీకి వెళ్ల వద్దని ఆంక్షలు వేశారు. సెన్ని ఆంక్షలు పెట్టినా పలు గ్రామాలకు చెందిన రైతు సంఘ నాయకులు అనకాపల్లి తరలివెళ్లి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

చీడికాడ : అన్నదాతను ఆదోకోవడంలో కూటమి సర్కారు విఫలమైందని ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు అన్నారు. రైతులకు న్యాయం చేయలని కూటమి ప్రభుత్వం వారికి మద్దతుగా నిలుస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచ్, ఎంపీటీసీ ముఖ్య నేతలను ఇంట్లో నుంచి బయటకు రాకుండా పోలీసులు హౌస్ అరెస్టులు చేయడం అన్యాయమన్నారు.

చోడవరం : గాంధీగ్రామంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గాడి కాసు, గ్రామసర్పంచ్ గాడి అప్పారావు రైతుపోరు బాట కార్యక్రమానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్టు చేశారు. నర్సాపురంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, చోడవరంలో జిల్లా యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నెహ్రూ, పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

రావికమతం : అనకాపల్లిలో జరిగే రైతు పోరుబాట కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం రావికమతంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మక్కా మహలక్ష్మినాయుడుని, ఎంపీపీ పైలా రాజుని తోటకూరపాలెంలో తన స్వగృహంలో, ప్రోటోకాల్ జెడ్పీటీసీ సభ్యుడు తలారి ఆదిమూర్తిని కొత్తకోటలో పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

గొలుగొండ: అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతం కాకుండా పోలీసులు మంగళవారం ఉదయం నుంచి అడ్డుకున్నారు. ఏఎల్‌పురంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాతను, చోద్యంకు చెందిన వైస్ ఎంపీపీ సుర్లబాజ్జి, మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు కొరుప్రోలు పాణీశాంతారామ్, గొలుగొండ సర్పంచ్ కసిపల్లి బుజ్జిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ముఖ్యనాయకులు రాకపోయినా కార్యకర్తలు, రైతులు నర్సీపట్నంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోలుగుంట: రోలుగుంటలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ గృహంలో ఆమె భర్త పోతల లక్ష్మీ శ్రీనివాస్, తమరాన సత్యనారాయణ, మడ్డు శ్రీను, అల్లు సత్యనారాయణను పోలీసులు నిర్బంధించారు. కుసుర్లపూడిలో పార్టీ మాజీ అధ్యక్షుడు మడ్డు అప్పలనాయుడిని గృహనిర్బంధం చేశారు.



ఎల్.కొత్తపల్లిలో జెడ్పీటీసీ రమణమ్మ హౌస్ అరెస్టు



ఎం.కోడూరులో సర్పంచ్ సంజీవిరావు నిర్బంధం



మాడుగుల మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టరు సయ్యపురెడ్డిని కారులో నుంచి దించిన చోడవరం సీఐ



ఎ.కొత్తపల్లిలో ఎంపీపీ బుల్లిలక్ష్మి, సర్పంచ్ సత్యవెంకటరమణను నిర్బంధించిన పోలీసులు



రావికమతంలో గృహ నిర్బంధంలో మండల పార్టీ అధ్యక్షుడు మహలక్ష్మినాయుడు



చోడవరం : నర్సాపురంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు గృహనిర్బంధం



బోయిలకింతాడలో గృహ నిర్బంధంలో మండల అధ్యక్షుడు బూరె బాబూరావు



దేవరాపల్లిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లలితానాయుడు గృహ నిర్బంధం



వెంకటరాజుపురంలో సర్పంచ్ సంతోష్‌కుమార్ హౌస్ అరెస్టు



చీడికాడ : ఎంపీపీ జయమ్మ హౌస్ అరెస్టు



వరహాపురం సర్పంచ్ భర్త, వైస్ ఎంపీపీ భర్త రాజుబాబు, కొండబాబుల నిర్బంధం



ఖండివరంలో సీడీసీ చైర్మన్ సుంకర శ్రీను హౌస్ అరెస్టు

ఆటో కార్మికులకు వాహన మిత్ర ప్రకటించాలి

నర్సీపట్నం: వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్మికులకు రూ.25 వేలు వాహన మిత్ర ప్రకటించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ ఆటో యూనియన్ కార్మికులు సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఫ్రీ బస్సు పథకంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. నేటికి కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పించలేదన్నారు. ఆటో కార్మికులకు తక్షణమే వాహన మిత్ర కింద రూ.25 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

కె.కోటపాడు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ద్వారా ఆటో కార్మికులు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారని కె.కోటపాడు ఆటో యూనియన్ నాయకుడు అంజూరు దేముడుబాబు అన్నారు. మంగళవారం కె.కోటపాడు మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమకు ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు.

బుచ్చెయ్యపేట : ప్రభుత్వం ఆటోడ్రైవర్లను ఆదుకోవాలంటూ మంగళవారం వడ్డాదిలో ధర్నాకు దిగారు. ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేయాలని, ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడి చేసి ఉద్యమాన్ని తీవ్రం చేస్తామన్నారు.



ఆందోళన చేస్తున్న ఆటో కార్మికులు